# పునరపి చలనం

కవి-ప్రసాద్




గవర్రాజు నాకున్న ఒక్కగానొక్క స్నేహితుడు ఆ విషయం ఎన్నడగా పైకి అనకపోయినా, చెప్పటానికి నాకేమీ అభ్యంతరం లేదు! అందుకే వాడికి హైదాబాద్‌లో ఉద్యోగం వచ్చిందని తెలియగానే నేను సహజంగానే చాలా సంతోషించాను.

గవర్రాజు వస్తూ వస్తూనే కొన్ని సమస్యల్ని పట్టుకొచ్చాడు అసలు వాడితో నాకున్న పేచీ ఇదొక్కటే, మనిషికి లౌక్యం తెలియదు "అసమర్థస్య సాధూనాం" అన్నట్టు గవర్రాజులోని మంచితనమే అలా చేసిందో లేక అలా ఉండటం వల్లే వాడు మంచివాడయ్యాడో నా కిప్పటికీ అర్థం కాని విషయం అయితే గవర్రాజు 'రాక'కు నేను 'ఆల్‌రెడీ' సంతోషించేశాను కాబట్టి, చేసేదేమీలేక పూర్వంలో లాగానే అతని సమస్యల్ని నెత్తినేసుకొన్నాను

"నాకు జీతం వచ్చేందుకు మూడునెలలు పడుతుందట!" అన్నాడు బిక్కమొగంతో.

"ఇందులో పెద్ద సమస్యేముంది. నీకెంత కావాలంటే అంత నా దగ్గర్నుంచి వాడుకో!" అన్నాను

"అదిసరే! నాకు ముందో 'రూం' కావాలి!" అన్నాడు ఆ తర్వాత

"ఉన్నట్టుండి హైద్రాబాద్ లాటి మహానగరంలో రూం కావాలంటే ఎట్లా ...? సరేలేరా! వెదుకుదాం!" అన్నాను

అన్నట్లే ... మా మావయ్య స్కూటర్ అప్పతీసుకొని, పెట్రోల్‌పోయించి(అప్పివ్వరు కదా!) ఓ శనివారం ఉదయాన్నే 'రూము వేట'కు బయలుదేరాం.

"పెళ్లయిందా?" అని అడిగేవాడేతప్ప, 'రూమిస్తాం' అన్నవాడు ఒక్కడూ కన్పించలేదు.

"ఇప్పుడు 'రూంకోసం' అంత అర్జంటుగా పెళ్లెక్కడ చేసికోనూ" అని మా వాడు దిగులుపడసాగాడు

ఏమైతేనేం ఓ పదిరోజులు 'నాంపల్లి' నుంచి 'తార్నాకా' దాకా గాలిస్తే... చివరకు 'వారాసి గూడా' లో ఓ పుణ్యాత్ముడింట్లో రూముందని తెలిసింది ఇద్దరం ఆయన్ని దర్శించి రూమర్థించాం.

ఇంటాయన పెట్టిన ప్రతి కండిషన్‌కూ ...మా వాడు తల ఊపాడు. మొహమాటం

లేకుండా చెప్పాలంటే, బలవంతంగా తల ఊపించాను

ఆ తర్వాత తీరిగ్గా ఆయన తన కష్టాలన్నీ ఏకరువు పెట్టసాగాడు "తాను బీపి ఎక్కువ మనిషట! ఎక్కడలేని డబ్బూ వైద్యానికే చాలక యిల్లంతా అద్దెకిచ్చి తనూ, ముసలావిడా బయట వరండాలో ఉంటున్నార్ట మరంచేత అద్దెడబ్బులు రంచనుగా ఫస్టుకల్లా యిచ్చేయాల్ట!"

అంతా విని సానుభూతి చూపుతూ, "అదీ మంచిదేలెండి! హై బీ పీ వాళ్లు బయటుండడమే మంచిది!" అన్నాడు గవర్రాజు

పాపం! గవర్రాజుకి నిజంగానే జోకు వెయ్యడం రాదు కాని ఆ విషయం ఆయనకు తెలియకపోవడం వలన మేము తలవు పుచ్చుకోవాల్సి వచ్చింది

చివరికెలా అయితేనేం అష్టకష్టాలంటారే అవేవోపడి, గవర్రాజును బర్కత్‌పురాలో "ఓ రూము వాణ్ణి" చేశాను

కానీ పదిహేను రోజులన్నా కూడా కాకుండానే, గవర్రాజు పరాసరి మా ఆఫీస్ కొచ్చేసి, 'రూం మార్చెయ్యాల'న్నాడు.

నేను ముందు కొంచెం విస్తుపోయాను. ఆ తర్వాత మరికొంచెం కలవరపడ్డాను

"ఇంతకీ నీకారూంలో ఏం నచ్చలేదు ?" నిలదీశాను వాడ్ని

"ఆ యింటివాళ్లకున్న ఒకే ఒక కుక్క రాత్రింబవళ్లూ అరుస్తూ ఉంటుందట! ఈగను చూసినా ఏనుగును చూసినా, అది అరవకుండా ఉండలేదట. అందుకని తనకు ప్రశాంతంగా ఉండే మరో రూం చూసి పెట్టాట!" కొంచెం బతిమిలాడు తున్నట్టుగానే అన్నాడు

తప్పేదేముంది? మళ్లీ స్కూటర్ టైర్లరిగేలా తిరిగి ఇంకో రూం చూసి పెట్టాను

నెలరోజులు కాగానే మళ్లీ పాతపాటే మొదలుపెట్టాడు

"ఈ సారేం వచ్చిందన్నాను ?"

"ఆ ఇంటావిడకూ, అద్దెకున్న మరో కళ్లకూ, ఏవో తగూలున్నాయట దాంతో అస్తమానమూ, వాళ్లు పోట్లాడకొంటూ ఉంటారు వాళ్ల పోట్లాటలేమోగానీ మధ్యలో నేను చచ్చిపోతున్నాను! ఒరేయ్! నీకు పుణ్యం ఉంటుంది — నా కింకో రూం చూసిపెట్టరా!" నా చేతులు పట్టుకొన్నాడు

మొత్తంమీద గవర్రాజు కోసం నేనలా .. అలా చాలాసార్లు కష్టపడాల్సివచ్చింది. ఓ సారి .. పక్కవాళ్ల రేడియో బ్రాండ్ మంచిది కాదనీ, అది ఎప్పుడూ మోగుతూం టుందని, మరోసారి మరోటనీ .. అలా గవర్రాజు హైదరాబాద్ వచ్చిన ఎనిమిది నెలల్లోనూ, అయిదు రూముల్ని మార్చేశాడు.

ఉన్నట్టుండి ఓ రోజున మిట్టమధ్యాహ్నం చెమటలు కార్చుకుంటూ మా ఆఫీసుకు వచ్చాడు గవర్రాజు

కాసేపు ఆ మాటా ... ఈ మాటా మాట్లాడి చివరికి నేను భయపడినట్టుగానే, "రూం ఖాళీ చెయ్యాలిరా" అంటూ నసిగాడు

నాకు నిజంగానే కోపం వచ్చింది.

కాకపోతే యీసారి వాడికి రూం అక్కర్లేదట! ఓ ఫామిలీ పోర్షన కావాలట! దానికి కారణం ఇంకోనెల రోజుల్లో వాడి పెళ్లికి ముహూర్తం నిశ్చయం కావడమే! గవర్రాజుకు పెళ్లని తెలియగానే నాకు చాలా ఆనందం వేసింది కంగ్రాచ్యులేషన్స్ చెప్పాను దాంతోపాటే మొహమాటం వదిలి పెట్టి, "ఇదివరలో రూములు మార్చినట్టు మళీ . మళ్లీ ఫామిలీ పోర్షన్లు కూడా మారిస్తే యిక నావల్ల కాద"ని తెగేసి చెప్పేసాను

గవర్రాజు కొంచెం చిన్నబుచ్చుకున్నప్పటికీ తలూపాడు

మొత్తానికి పెళ్లి అయిన పదహారు రోజులకల్లా, ఓ శుభదినాన, వాడిని సతీ సమేతంగా ఓ మంచి పోర్షన్లో దింపి నేను చేతులు దులుపుకొన్నాను

తర్వాత వాడ్ని చూసి రావాలనుకొంటూ నే ... కొన్నాళ్లు ఆఫీసులో పని ఒత్తిడివల్ల, మరికొన్నాళ్లు మా మావయ్య కూతురి పెళ్లి హడావుడితోనూ కలవడానికి వీలుపడలేదు

అయితే ఒకరోజు నల్లకుంట కూరల మార్కెట్‌లో గవర్రాజే యాదృచ్ఛికంగా కనిపించాడు గడ్డం పెరిగి మనిషి నీరసంగా కన్పిస్తున్నాడు

సైకిల్ మీద నుంచి దిగి పలుకరించాడు. వాడి అవతారం చూసి నేను కొద్దిగా కంగారు పడ్డాను


"ఏమిటలా ఉన్నావ్ ?" అన్నాను.

మాట్లాడలేదు వాడు.

"సంగతేమిట"ని రెట్టించాను


"పదిరోజులుగా మరో ఇల్లు కోసం


చదవండి!
వెలువడింది
మీ అభిమాన రచయిత్రి
శ్రీమతి హాజిరా అపూర్వసృష్టి
తార వెల 18రూ.
ఆంధ్రసచిత్రవారపత్రిక సీరియల్
ఇది నవలా జీవితమా - అన్పించేంత అందంగా వ్రాసి పాఠకుల హృదయాల్లో తనకొక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న శ్రీమతి హాజిరా కలంనుండి వెలువడిన నవలాకుసుమం
తార
అన్ని బుక్ షాపులలో దొరకును లేదా మాకు వ్రాయండి
పుస్తకం ఖరీదులో 1 రూ.తగ్గించి M.O. చేయండి
ఆ రూపాయికే V.P.P. ద్వారా మీకు పంపగలము.
వివరాలకు. శ్రీకవితా పబ్లికేషన్స్ మ్యాజియమ్ రోడ్డు, విజయవాడ-520002

ఏజంటకు : వాసవిసేల్సు కార్పొరేషన్, గుంతకల్-515801, ఫోన్ 294
ఆంధ్రప్రదేశ్‌కి డిస్ట్రిబ్యూటర్స్ డిలైట్ ఏజన్సీస్, సామారంగం చౌక్,
విజయవాడ-1 ఫోన్. 75351

తాజావార్తలకు, ప్రత్యేక శీర్షికలకు, వైవిధ్యంగల వ్యాసాలకు
ఆంధ్రపత్రిక దినపత్రిక చదవండి.



MARKETED BY:- స్పెక్ట్రమ్ ఎలక్ట్రానిక్స్ ఫోన్: 64015
రామమందిరం రోడ్ * గవర్నర్‌పేట * విజయవాడ-2

డీలర్సు విజయవాడ M/S రాజ్‌కమల్స్, జైహింద్‌టాకీసురోడ్, ఫోన్ 63959 ★ M/S కూరెక్స్ ఇండస్ట్రీస్, ఏలూరురోడ్, ఫోన్ 72021 ★ M/S యూనివర్సల్ ఎంటర్‌ప్రైజెస్, ఫోన్ 72439 P P ★ వైజాగ్ M/S రాజ్ కో అప్లైయన్సెస్, డాబాగార్డెన్స్, ఫోన్ 63113 ★ కాకినాడ M/S సోమయాగి అప్లియన్సెస్, మెయిన్‌రోడ్, ఫోన్ 4744 ★ రాజమండ్రి M/S S S. ఎంటర్‌ప్రైజెస్, మెయిన్‌రోడ్, ఫోన్ 5311 ★ నెల్లూరు M/S. స్టీరియోసౌండ్స్, ట్రంక్‌రోడ్, ఫోన్ 5428 ★ తిరుపతి M/S బిందు ఎంటర్‌ప్రైజెస్, బజారువీధి ★ నరసరావుపేట M/S శ్రీ గాయత్రి రేడియోహౌస్, టవర్ క్లాక్ సెంటర్, మెయిన్‌రోడ్ ★ ఏలూరు M/S గోపాల్ ఎంటర్‌ప్రైజెస్, G N T రోడ్, ఫోన్ 7073 ★ పాలకొల్లు M/S ఎపీహోమ్ గ్యాస్ కంపెనీ, వెంకటరత్నభవన్, ఫోన్ 567 ★ మచిలీపట్నం M/S S.V R & Co, మెయిన్‌రోడ్


# పునరపిచలనం

వెదుకుతున్నాను! నీ దగ్గరకొచ్చి ఈ విషయం చెప్పడానికి నాకు మొహం చెల్లలేదు నిజంగా ఇళ్ళు దొరకడం చాలా కష్టంగా ఉంది'' అంటూ చాలా ఫీలవుతూ కన్నీళ్ళు పెట్టుకొన్నాడు గవర్రాజు

చెప్పొద్దూ! నాకు మహా చిరాకేసింది ఇక వీణ్ని ఆ దేవుడు కూడా మార్చలేడు అనుకున్నాను అయినా సహజమయిన కుతూహలం ఆపుకోలేక ''ఏం సారెమయింది?'' అడిగాను వాణ్ణి!

వాడు ఒక్క క్షణం ఆగి ''మా ఇంటాయనే ఖాళీ చెయ్యమన్నాడు!'' అన్నాడు

''ఓహో! రివర్సయిందే!'' వాడి మాటలకు ఆశ్చర్యపోతూ, నాకు తెలియకుండానే పైకి అనేశాను

వాడేం మాట్లాడలేదు

''ఏం? ఎందుకనిట?'' కూపీ తీయబోయాను.

''ఆఁ.. ఏంలేదు! కారణమేమయినా ఈ నెలాఖర్లోపుగా ఖాళీ చెయ్యాలి! ఎక్కడన్నా నీకు తెలిసిన పోర్షన్లుంటే చెప్పు! మళ్లీ ఆఫీస్‌లో కలుస్తాను'' అంటూ హడావిడిగా వెళ్లిపోబోయాడు

వాడి భుజం పట్టుకొని ఆపి: ''అసలిప్పుడు ఇల్లెందుకు ఖాళీ చెయ్యాల్సి వచ్చిందో చెప్పు! మళ్లీ చూసే పోర్షన్‌కు ఆ ఇబ్బంది ఉండకుండా చూడాలి కదా!'' విసుగ్గా అడిగాను

ఇక చెప్పక తప్పలేదు గవర్రాజుకి

నాకు మొహం చూపించలేక గామోసు ఎదురుగా ఉన్న సినిమా పోస్టర్‌ను చూస్తూ ''ఏంలేదురా మీ చెల్లెలికి కాస్త సినిమా పాటలంటే యిష్టం, అప్పుడప్పుడూ ఆమె తీసే కూనిరాగాలకు మా ఇంటి ఓనర్‌కు హార్ట్‌టాక్ వచ్చిందట! ఇక తాను ఆ 'రాగాల్ని' భరించలేననీ, వెంటనే ఇల్లు ఖాళీచెసెయ్యమనీ ఖచ్చితంగా చెప్పేసాడు!'' అని సైకిలెక్కాడు గవర్రాజు.

వాడి మాటలకు అదిరిపడ్డాను

మరోసారి కష్టపడి, ఏలాగోలా ప్రస్తుతం ఉన్న ఇంటి ఓనర్ని కాపాడగలనేమో గానీ . మరి గవర్రాజు...ఎప్పుడూ ప్రశాంతతకోసం ఆరాటపడే గవర్రాజుని నే నెలా కాపాడగలను? పాపం. పూర్‌ఫెలో!!